తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం   సూర్యాపేట   యాదాద్రి భువనగిరి

మంగళవారం 04 ఆగష్టు 2026 | పేజీలు : 8

Follow :


**జనంసాక్షి కథనానికి స్పందించిన!**

### అదిరిన రెవెన్యూ యంత్రాంగం

# మట్టి టిప్పర్లు సీజ్!

**జనం సాక్షి వార్తతో కదిలిన అధికారులు సీజ్ చేసిన వాహనాలు పోలీసులకు అప్పగింత**




**మాడుగులపల్లి, ఆగస్టు 03 (జనంసాక్షి):** మాడుగులపల్లి మండల కేంద్రంలోని నల్లకుంట చెరువులో సాగుతున్న అక్రమ మట్టి దందాపై జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ యంత్రాంగం తక్షణమే స్పందించింది నల్లకుంటను మింగేస్తున్న మట్టి మాఫియా శీర్షికన ప్రచురితమైన కథనం స్థానికంగా తీవ్ర కలకలం రేపడమే కాకుండా, ఉన్నతాధికారుల్లో కదలిక తెచ్చింది పత్రికా కథనానికి స్పందించిన స్థానిక రెవెన్యూ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు నల్లకుంట వద్ద అక్రమంగా మట్టి తోలుతున్న టిప్పర్లను అదుపులోకి తీసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మాడుగులపల్లి పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

**జనం సాక్షి కి ప్రజా సంఘాలు, స్థానికుల అభినందనలు**

ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతూ, రోడ్లను ధ్వంసం చేస్తున్న మట్టి మాఫియా ఆరాచకాన్ని వెలుగులోకి తెచ్చి, అధికారుల చేత తక్షణమే చర్యలు తీసుకునేలా చేసిన జనం సాక్షి దినపత్రిక యాజమాన్యానికి, విలేకరికి మాడుగులపల్లి మండల ప్రజలు, వాహనదారులు, ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు రెవెన్యూ అధికారులు

ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు జరిపినా, మట్టిని రవాణా చేసినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా బాధ్యులపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు




## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా,డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా సమీక్షించారు.డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి సంబంధించి 59 దరఖాస్తులు, డిడబ్ల్యూఓ 10, డిపిఓ 7, డిఎంహెచ్ఓ 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 117 దరఖాస్తులు వచ్చాయన్నారు.వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, సిపిఓ కిషన్, డిఈఓ అశోక్, డిపిఓ యాదగిరి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

### -జిల్లా ఎస్పీ కె.నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ ఫిర్యాదుదారుల నుండి వినతులు స్వీకరించారు. జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు వివిధ సమస్యలపై ఫిర్యాదులకు సంబంధించి బాధితులు ఆయనకు వినతులు సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ బాధితుల సమస్యను విని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత మిగతా 11లో



## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### కలెక్టర్ దివాకర టిఎస్

- ప్రజల వినతులు స్వీకరించి సంబంధిత అధికారులకు వెంటనే చర్యల ఆదేశాలు
- పెన్షన్, దివ్యాంగ సాయం, ఉపాధి, భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 03 (జనంసాక్షి):** ప్రజలు తమ సమస్యలు తెలిపి సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలి:కలెక్టర్ అంకిత్

**అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**పగతి మైదానంలో దేశభక్తి వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు ఆదేశాలు**



**భద్రాద్రి కొత్తగూడెం /ఆగస్టు 4 /జనంసాక్షి:** కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి, పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహక సమీక్షా సమావేశం మిగతా 2లో



# మహిళలను అడ్డుపెట్టుకుని చెత్త రాజకీయాలు మానుకోవాలి

## అశ్వాపురం మండల బీఆర్ఎస్..

**అశ్వాపురం ఆగస్టు 3 (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్షతో తప్పుడు కేసులు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని అశ్వాపురం మండల బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మహిళలను అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి కోసం చెత్త రాజకీయాలకు పాల్పడటం సరికాదని పేర్కొన్నారు. దర్యాప్తు పూర్తికాకముందే ఎవరినైనా దోషిగా చిత్రీకరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, రాజకీయంగా ఎదుర్కోలేక అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రజలు నిజానిజాలను గుర్తిస్తారని, వ్యక్తిత్వ హననానికి పాల్పడకుండా ప్రజా సమస్యలపై చర్చించాలని సూచించారు. బీఆర్ఎస్‌పై రాజకీయ కక్షతో ఎలాంటి ప్రచారం చేసినా ప్రజల్లో తమ నాయకత్వానికి ఉన్న ఆదరణ తగ్గదని, ప్రతి కుట్రకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, నక్కనబోయిన పాపారావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, కళ్యాణపురం ఉపసర్పంచ్ చల్లా రాజేష్, మల్లెలమడుగు ఉపసర్పంచ్ గాడిద మహేష్, కోడి గంగన్న, గొర్రెముచ్చు వెంకటరమణ, కదారి వేణు, మంగళగిరి రామకృష్ణ, మందా హుస్సేన్, శెట్టిపల్లి శేఖర్, కుక్కల రాంబాబు, జినక సంపత్, కదారి సైదులు, జయకృష్ణ, సిద్ధు, పవన్, రత్నం, శ్రీను, పున్నారావు, కిరణ్, నాగేశ్వరరావు, భద్రం తదితర యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి వేడుకలు



**రామన్నపేట, ఆగస్టు 3 (జనంసాక్షి):** మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటె రమేష్, మొహమ్మద్ నాసర్, వనం విటల్, వనం నరసింహ, సాల్వేర్ అశోక్, వనం చంద్రశేఖర్, గోదాసు శ్రీమన్నారాయణ, కేశవదాస్ వెంకటేశం, రాపోలు రాజశేఖర్, సైదాచారి, మొహమ్మద్ జానీ, ఆముద లక్ష్మణ్, రాఘవుల అనంత కుమార్, ఎర్ర నరసింహ, కొమ్ము నాగరాజు, గుర్జాల మహేష్ రెడ్డి, మేడి రాములు, లవణం ఉపేందర్, మేడి శంకరయ్య, మొహమ్మద్ అజార్, చొల్లేటి పాండురంగ చారి, బొడ్డు సైదులు, మాధవరావు, సింధియా, మేడి ధృవ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ తరలి వెళ్లిన ఆర్యవైశ్యులు



**హాలియా జనంసాక్షి ఆగస్టు 3 :** రాష్ట్ర ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయకపోవడం శోచనీయమని. యాదగిరిగుట్ట దేవస్థానంలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించలేదని అనుముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పోలా సైదులు హ లియా పట్టణ అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ శ్రీ వంగ విమర్శించారు. సోమవారం హాలియాలో భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఊపి హైదరాబాద్ బాల్ లో ఇందిరా పార్కులో ధర్నాకు బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో హాలియా క్లబ్ అధ్యక్షుడు పో ట్టుముత్తు వెంకటేశు. ఖ శ్రీనివాసు చిట్టి పూలు వెంకటేశ్వర్లు. పాంపాటి వెంకటేశం సముద్రాల అరవింద రవితేజ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం అమలు చేయాలి

**మెనూ చార్జీలు రూ.25కు పెంచాలని సీఐటీయూ డిమాండ్**

**ఆగస్టు 10 జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు**

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 3 (జనం సాక్షి)** మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు నెలకు రూ.10 వేల వేతనం వెంటనే అమలు చేయాలని, విద్యార్థుల మధ్యాహ్న భోజన మెనూ చార్జీలను రూ.25కు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అన్నపురెడ్డిపల్లిలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం అధ్యక్షురాలు అనసూర్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని పాలకులు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల భోజన మెనూ చార్జీలను రూ.25కు పెంచాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతల కాటన్ యూనిఫాంలు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ నెల 10న నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగిలి వెంకటరత్నం, సుగుణ, వెంకటరమణ, మహాలక్ష్మి, రత్తమ్మ, శాంతలక్ష్మి, మస్తాన్ బి, కోటయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్కు వినతిపత్రం

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 3 ( జనం సాక్షి )** అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీజేఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు జి నాగ స్వామి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.కు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగస్వామి మాట్లాడుతూ సమాజానికి సమాచారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు వివక్ష లేకుండా ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు దశాబ్దాలుగా (20 ఏళ్లుగా) పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అర్హులైన ప్రతి విలేకరికీ తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. పెరుగుతున్న ధరల కాలంలో జర్నలిస్టులు ఇండ్ల అద్దెలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్నప్పటికీ జర్నలిస్టుల నిరీక్షణ ఇంకా కొనసాగుతూనే ఉందని పేర్కొన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ పారదర్శకంగా ఇళ్ల స్థలాలు కేటాయించి వారి కుటుంబాలకు నివాస ధీమా కల్పించాలని టీజేఏ ప్రతినిధులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మమూరు మణికుమార్ జిల్లా అధ్యక్షుడు జి. నాగస్వామి జిల్లా కార్యదర్శి మత్తి రామకృష్ణ జిల్లా నాయకులు సయ్యద్ ఖాసీం వాసం రాజేంద్ర ప్రసాద్ రాము రమేష్ సతీష్ సిహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఖానా పురం హవేలీ శివారు టేకులపల్లికి చెందిన వి. వెంకటయ్య ఈ నెల తనకు వృద్ధాప్య పెన్షన్ డబ్బులు జమ కాలేదని తన బ్యాంకు ఖాతాలో ఆ డబ్బులు జమ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసు కోగా, పీడీ డీఆర్డీఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 44వ డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన ఎస్.కే నాజియా తన కుమార్తె తలసేమియా వ్యాధితో బాధపడుతున్నా రని, తన కుమార్తె కు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డీఓ, సెర్ప్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎం. సూర్య ప్రకాష్ పాపిరెడ్డి ఖమ్మం దేవరపల్లి హైవే ధంసలాపురం ఎంట్రీ ఎగ్జిట్ వద్ద ఉన్న తమ భూమికి దారి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ ఎన్. హెచ్ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామానికి చెందిన వి. రామకృష్ణ తాను పి.జి చదువుకున్నానని తనకు కంటికి సంబంధిం చిన దివ్యాంగత్వం ఉందని, తనకు ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ సారి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి



**చింతలపాలెం (జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, గుడిమల్కాపురం గ్రామానికి చెందిన దేవిరెడ్డి లక్ష్మారెడ్డి ని జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతిపాదన మేరకు ఈ నియామకం జరిగినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య విడుదల చేసిన నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి తన నియామక పత్రాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి చేతుల మీదుగా స్వీకరించారు. పార్టీని క్షేత్రస్థా యిలో మరింత బలోపేతం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రభు త్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ నాయకత్వం సూచించింది. ఈ నియామ కం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ వెల్లడించింది. ఈ సంద ర్భంగా దేవిరెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 2009లో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా, 2014?2018 మధ్య ఉమ్మ డి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా, 2019 లో సూర్యా పేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసే అవకాశం తనకు లభించిందన్నారు. ఇప్పుడు వరుసగా రెండోసారి సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం తనపై పార్టీ నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ అధిష్ఠానానికి,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర నీటిపారుద ల ఒ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్త మ్ కుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య,కోదాడ ఎమ్మెల్యే పద్మావతికి ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు. ముఖ్యంగా తన నియా మకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని,గ్రామస్థా యి నుంచి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్టీ పెద్దలు,సీనియర్ నాయకులు, పలువురు కార్యకర్తలు లక్ష్మారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించాలి:కలెక్టర్ అంకిత్

నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకు ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.

ప్రగతి మైదానంలో ప్రధాన వేదికను ఆకర్షణీయంగా రూపొందించడంతో పాటు ప్రోటోకాల్‌కు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విశిష్ట అతిథులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసి బ్యారికేడ్లు, పార్కింగ్, సూచిక బోర్డులు, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్లు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయడంతో పాటు వేదిక, విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచి సౌండ్ సిస్టమ్, మైకులు, లైటింగ్, ఎల్‌ఈడీ స్క్రీన్లు ముందస్తుగా పరీక్షించాలని సంబంధిత శాఖలకు సూచించారు.

వేడుకల ప్రాంగణంలో 108 అంబులెన్స్, వైద్య బృందాలు, ప్రథమ చికిత్స కేంద్రం, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని ఆరోగ్య శాఖకు ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫైర్ టెండర్లను సిద్ధంగా ఉంచాలని, పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం భారత ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అత్యంత గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, అటవీ, వైద్యం, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, ఆర్టీసీ తదితర శాఖలు తమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

విద్యార్థులతో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావనను పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాలని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రశంసా పత్రాల ప్రదానం కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగుల వివరాలను నిర్ణీత గడువులోపు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఈ నెల 23న ముత్యాలమ్మ తల్లి బోనాలు పండుగ

### ముత్యాలమ్మ, రైతు కమిటీల సమక్షంలో సన్నాహక సమావేశం

**కోదాడ టౌన్ ఆగస్టు 03 (జనంసాక్షి);**
కోదాడ పట్టణంలో ఈ నెల 23న శ్రావణ మాసం రెండో ఆదివారాన్ని పురస్కరించుకుని ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించారు. సోమవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ, రైతు కమిటీ మరియు పట్టణ పెద్దల సమక్షంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ పట్టణ ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, పట్టుచీరలు పెట్టి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని కోరారు. ఈ బోనాల ఉత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కళ తప్పిన ఖమ్మం లకారం ట్యాంక్ బండ్

- ❑రహదారి వెంట పెరిగిన పిచ్చి మొక్కలు, గడ్డి
- ❑ పనిచేయని పబ్లిక్ టాయిలెట్స్, సీసీ కెమెరాలు
- ❑ మూలనపడ్డ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ మిషన్
- ❑పత్తాలేని స్థానిక కాంట్రాక్టర్, అతని సిబ్బంది
- ❑ కన్నెత్తి చూడని కేఎంసీ అధికార యంత్రాంగం
- ❑కనీస వసతులు మెరుగుపరచాలని పర్యాటకుల వినతి




**ఖమ్మం బ్యూరో, ఆగస్టు 03 ( జనం సాక్షి)**
**ఖమ్మం నగరానికి తలమానికం అని చెప్పుకునే లకారం ట్యాంక్ బండ్ కళావిహీనంగా మారింది. స్థానిక ప్రజా ప్రతినిధి పర్యవేక్షణ లేకపోవడం, నగర పాలక సంస్థ అధికారుల అలసత్వం కారణంగా అందమైన పర్యాటక ప్రాంతం వెలవెల బోతున్నది. నిత్యం వందలాది మందికి ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే అరుదైన ప్రాంతం నేడు ఎవరికీ పట్టని మోడుగా మారింది. రోడ్లు దెబ్బతిన్నాయి.. డివైడర్స్ పగులుతున్నాయి. పిచ్చి మొక్కలు, గడ్డి ఏపుగా పెరిగి అద్భుతమైన అందాలను కనుమరుగు చేస్తున్నాయి. కోట్లాది రూపాయలతో నిర్మించిన ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ ప్రస్తుత పరిస్థితి పై జనం సాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..!**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఖమ్మం నగరానికి మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. ప్రస్తుత కాంగ్రెస్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇద్దరూ కొద్ది నెలల తేడాతో టిఆర్ఎస్ (ఇప్పటి బీఆర్ఎస్) పార్టీలో చేరారు. వారిద్దరి సారధ్యంలో అప్పటి ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పథకంలో భాగంగా ఖమ్మంలో మురికి కూపంగా ఉన్నటువంటి లకారం చెరువు సుందరీ కరణ పనులు చేపట్టారు. దాదాపు రూ. 25 కోట్లతో చెరువు చుట్టూ ట్యాంక్ బండ్ ను నిర్మించారు. ప్రధానంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన సొంత నియోజకవర్గం లో జరుగుతున్న ఆధునీకరణ పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ట్యాంక్ బండ్ చుట్టూ వాకింగ్ ట్రాక్, అందమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు నాటించి చూసేవారికి వీనులవిందు కలిగేలా చేశారు. అదేవిధంగా దాదాపు పది కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సస్పెన్షన్ బ్రిడ్జిని సైతం నిర్మించి ఖమ్మానికి చెప్పుకోదగ్గ పర్యాటక ప్రాంతాన్ని అందుబాటులోకి తెచ్చారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ హయాంలో లకారం ట్యాంక్ బండ్ కలతప్పి పోతున్నది. నగరపాలక సంస్థ అధికారుల అలసత్వం కారణంగా అడవిని తలపిస్తోంది. ట్యాంక్ బండ్ వాకింగ్ ట్రాక్, తారు రోడ్డు వెంబడి పిచ్చి మొక్కలు, గడ్డి ఏపుగా పెరిగి స్థానిక అందాలను ప్రశ్నార్థకంగా మార్చాయి. కనీసం బుష్ కటింగ్ చేసేవారు కూడా లేకపోవడం దారుణం.

### స్టోర్ రూమ్ లా మారిన సీసీ కెమెరాల గది..

ఖమ్మం నగరంలో చెప్పుకో దగిన పర్యాటక ప్రాంతంగా లకారం ట్యాంక్ బండ్ ఖ్యాతిగాంచడంతో ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు అక్కడికి వస్తూ పోతుంటారు. సెలవు రోజుల్లో పర్యాటకుల సంఖ్య వేళల్లో ఉంటుందని అధికారులే చెబుతుండడం గమనార్హం. అదేవిధంగా ఉదయం సాయంత్రం అనేకమంది పాదచారులు ట్యాంక్ బండ్ పై చక్కెర్లు కొడతా ఉంటారు. సందర్శకులు, పాదచారుల్లో మహిళలు, యువతులు, విద్యార్థినులు, చిన్నారులు ఉంటున్నందున వారి రక్షణార్థం గతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని పర్యవేక్షించేందుకు పోలీస్ అవుట్ పోస్ట్ పక్కనే ప్రత్యేక గదిని నిర్మించారు. నగర పాలక సంస్థ యంత్రాంగం నిర్లక్ష్యం ఫలితంగా నేడు సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. వాటి కోసం ఏర్పాటు చేసిన గది స్టోర్ రూమ్ లా మారింది. ఎవరి పట్లనైనా అనుకోని అఘాయిత్యం జరిగితే అధికారులు ఏం చెప్తారో చూడాలి. అదేవిధంగా ట్యాంక్ బండ్ పై లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ కు సైతం తాళం పడింది. ఈ కారణంగా అక్కడికి వస్తున్న మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

### మూలనపడ్డ డ్రింకింగ్ వాటర్ మిషను..

లకారం ట్యాంక్ బండ్ వద్దకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం జిల్లా ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ సౌజన్యంతో దాదాపు ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ మిషను ఏర్పాటు చేశారు. కేవలం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం అది మూలాన పడింది. పర్యాటకులు లేదా పాదచారులకు దాహం వేస్తే ప్రైవేట్ దుకాణాల్లో నీటిని కొనుగోలు చేసి తాగాల్సి వస్తుంది. దీంతోపాటు డివైడర్స్ పగులుతున్నా పరమత్తులు చేసేవారు కరువయ్యారు.

### పత్తాలేని కాంట్రాక్టర్

లకారం ట్యాంక్ బండ్ పై సుందరీ కరణ, ఇతర పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు నగరపాలక సంస్థ టెండర్ పిలిచింది. ఏడాదికి రూ. 1.20 కోట్ల అంచనాతో ప్యాకేజీని ప్రకటించగా హైదరాబాద్ కు చెందిన ఒక గుత్తేదారు ( కాంట్రాక్టర్) టెండర్ దక్కించుకున్నాడు. రోజుకు 20 మంది వర్కర్లను పెట్టి ట్యాంక్ బండ్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం అతని బాధ్యత. పిచ్చి మొక్కలను తొలగించడం, బుష్ కటింగ్ చేయడం, అవసరమైన చోట కొత్త మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సి ఉంది. కానీ పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ ఏ ఒక్కరోజు కూడా ట్యాంక్ బండ్ పై జరుగుతున్న కార్యక్రమాలను పట్టించుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా నెలనెలా 20 మంది వర్కర్స్ కు తగ్గకుండా బిల్లులు డ్రా చేస్తున్న ఆయన కనీసం పదిమందిని కూడా పనుల్లో పెట్టడం లేదనే విమర్శలు లేకపోలేదు. అతను అడిగినంత డబ్బును క్రమం తప్పకుండా చెల్లిస్తున్న అధికారులు, చేయాల్సిన పనులను పర్యవేక్షించకపోవడం ఏమిటో అంతుచిక్కడం లేదు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ ని గాడిలో పెట్టి లకారం అందాలను నిలబెడతారో లేక ఇదే తరహా ఉదాసీన వైఖరి అవలంబిస్తారో వేచి చూడాల్సిందే. కాగా..! ట్యాంక్ బండ్ పై కనీస వసతులు కల్పించాలని స్థానిక పర్యాటకులు ప్రజలు కోరుతున్నారు.

జనంసాక్షి



## జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాకారుల కమిటీ ఎన్నిక

చింతలపాలెం(జనంసాక్షి)

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలో ఆదివారం నెమ్మోజు గురుబ్రహ్మాచారి ఇంటి వద్ద జానపద కళాకారులు,పౌరాణిక కళాకారులు, భజనాబృందం ఆధ్వర్యంలో మండల కమిటీ మరియు గ్రామ కమిటీ ఎన్నుకో వడం జరిగింది.మండల కమిటీ అధ్యక్షు లుగా నెమ్మోజు గురుబ్రహ్మాచారి,గౌరవ అధ్యక్షులు మాధవరపు జయశంకర్, ప్రధానకార్యదర్శి ఎర్రబోలు సోమిరెడ్డి, ఉపాధ్యక్షులు దోర్నల అంజమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులుగా రావుల నరసయ్య ,ప్రధాన కార్యదర్శి బోరెడ్డి లింగమ్మ, సహాయ కార్యదర్శి నెమ్మోజు వెంకటేశ్వ ర్లు,కోశాధికారి సోమవరపు వీర నరేష్ ని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షు లు కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ మన కళాకారులు సమిష్టిగా కళాకారు లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి,సమస్య లను పరిష్కరించుకోవడం కోసం అందరూ సంకల్పంతో సంఘటితంగా ఉండాలని కోరుతూ మన కళాకారులకి అర్హులైన వారికి పింఛను, ప్రభుత్వ పథకాలు, ఇందిరమ్మ ఇల్లు, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం, అదేవిధంగా కళాకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మా ప్రధాన డిమాండ్ గా చెప్పినారు. ఇట్టి కార్యక్రమంలో కళాకా రులు,పౌరాణిక కళాకారులు, భజన బృందం పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికే 'కిసాన్ సంఘ్' పోరాటం

**మోటకొండూరు మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకట్ రెడ్డి**

మోటకొండూరు, ఆగష్టు 3(జనం సాక్షి):

రైతుల సమస్యల పరిష్కారానికి భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం పోరాటం చేస్తూ రైతులకు అండగా ఉంటుందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మోటకొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పోకల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పన్యాల వెంకట్ రెడ్డి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. రైతుల శ్రేయస్సు కోసమే కిసాన్ సంఘ్ పనిచేస్తోందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ) మాధవిలత మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ శాఖ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బౌరంపేట మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి బిలేష్ కుమార్, ఆఫీస్ కార్యదర్శి రావి నర్సిం హారెడ్డి, కార్యవర్గ సభ్యుడు పడమటి నరసింహారెడ్డితో పాటు సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు.

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక..**

ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ మోట కొండూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడువేల్పుల శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఆకవరం ఎల్లక్షన్ రెడ్డి, నల్లమాస చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి స్టైలాబ్ రెడ్డి, కార్యదర్శి గండి పురుషోత్తం రెడ్డి,మహిళా కార్యదర్శి కొమురెల్లి ప్రేమలత లు ఎన్నికయ్యారు



## కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

○కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సేవలఅభినందనీయం

○సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి

కొండమల్లేపల్లి, ఆగష్టు 3 (జనంసాక్షి):



కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సేవల అభినందనీయమని స్థానిక సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి పట్టణానికి గంది సంపత్ అనే యువకుడు స్పైనోసెరెబెల్లార్ అటాక్సియా అనే జన్యు సంబంధిత వ్యాధితో గత ఐదు సంవత్సరాలుగా బాధపడుతున్నాడు. తనది పేద కుటుంబం కావడంతో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ ను ఆర్థిక సహాయం కోరారు. ఈ సందర్భంగా సోమవారం కెఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన నలబైవేల రూపాయలను స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేతుల మీదుగా సంపత్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లక్ష మందిలో ఒకరిద్దరికి వచ్చే ఇలాంటి అరుదైన వ్యాధి యువకుడికి రావడం బాధాకరమని సంపత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కే.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయమని అన్నారు. పట్టణంలో ఆపదలో ఉన్నవారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. మానవత్వంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కెయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు చంద్రమౌళి, ఏరుకొండ రాము, కూన భానుచందర్, వద్య మంజుల, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, శివకుమార్, మహమ్మద్ లతీఫ్, దందు రవికుమార్, రామావత్ లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## ఉద్యమకారునికి నివాళులర్పించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్

వలిగొండ, ఆగస్టు 3 (జనం సాక్షి )



ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య గుండెపోటుతో సోమవార తెల్లవారుజామున మరణించగా ఆయనకి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మొగుళ్ళ శ్రీనివాస్, పలుసం రమేష్,ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, సాయిని యాదగిరి బొడిగెసుదర్శన్, బిటిపాముల పుష్పమ్మ, మల్లం వెంకటేశం, ఎక్కలదేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాస చారి, కొత్త రామ చందర్ ,దండ మల్లికార్జున్ ,కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్,ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, ఎడవల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పెన్షన్లు - రైతులకు సాగు నీరు ఇవ్వాలి

తుంగతుర్తి, ఆగష్టు 3,(జనం సాక్షి)



అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయాలని, గోదావరి జలాలను కన్నెపల్లి మోటార్ల ద్వారా తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలకు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలోఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి వితంతువులు, ఒంటరి మహిళలు, మరణించిన వికలాంగుల కుటుంబ సభ్యులకు పెన్షన్లు అందజేస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులకు దరఖాస్తులు స్వీకరించాలనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయలేదన్నారు. దీంతో అర్హులైన లబ్ధిదారులు మీ సేవ కేంద్రాలు, మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సరైన సమాచారం లేక నిరాశతో వెనుదిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికే పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి పెన్షన్లు మంజూరు చేస్తుందా, లేక కొత్త దరఖాస్తులను స్వీకరిస్తుందా అనే విషయంపై వెంటనే స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఎల్నినో ప్రభావంతో తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాల్లో రైతులు సాగు చేసిన వరి నాట్లు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మరోవైపు లక్షల క్యూసెక్కుల గోదావరి జలాలు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సముద్రంలో కలిసిపోతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కన్నెపల్లి మోటార్ల ద్వారా గోదావరి జలాలను విడుదల చేసి రైతుల పంటలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు దొంగరి శ్రీనివాస్, సర్పంచులు మేదుదుల రమేష్, మాతంగి వెంకటమ్మ కర్ణాకర్,నల్లబెల్లి వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, బల్లెం ప్రవీణ్, గోపగాని వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యే అసలైన ఆస్తి.. కొడారి చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

అశ్వాపురం ఆగస్టు 3 (జనంసాక్షి):

సమాజ సేవే లక్ష్యంగా కొడారి చారిటబుల్ ట్రస్ట్ను సోమవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 60 మంది విద్యార్థులకు సుమారు 400 నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ కొడారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో ట్రస్ట్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ముఖ్య అతిథి తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా జర్నలిస్టుగా ప్రజాసేవ చేస్తున్న కొడారి వెంకటేశ్వర్లు ట్రస్ట్ స్థాపించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్యనే నిజమైన ఆస్తిగా భావించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో పిచ్చేశ్వరరావు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, ఎం.డి. షరీఫుద్దీన్, ఎస్. ఖదీర్, ముత్తినేని శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డ్రూ గోల్డ్ సంస్థ సేవలను వినియోగించుకోవాలి

సూర్యాపేట (జనంసాక్షి):



జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రూ గోల్డ్ సంస్థ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల బిగ్ సీ మొబైల్స్ మొదటి అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రూ గోల్డ్ బ్రాంచ్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. డ్రూ గోల్డ్ ఏవీపీ ఆపరేషన్స్ శివకుమారి మాట్లాడుతూపాత బంగారం, వినియోగంలో లేని బంగారం, తాకట్టులో ఉన్న బంగారాన్ని నగదుగా మార్చుకునే అవకాశం డ్రూ గోల్డ్ కల్పిస్తుందని అన్నారు.వినియోగదారుల సమక్షంలోనే బంగారాన్ని పరీక్షించి అత్యాధునిక సాంకేతికతతో స్వచ్ఛతను నిర్ధారించి, మార్కెట్ లో ఉన్న ఉత్తమ ధరను అందిస్తామని తెలిపారు.వినియోగదారులు తమ నగదును బ్యాంక్ ఖాతా ద్వారా వెంటనే పొందవచ్చని అన్నారు.బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, పాన్ బ్రోకర్ల వద్ద తాకట్టులో ఉన్న బంగారాన్ని విడుదల చేయించడంలో కూడా డ్రూ గోల్డ్ ప్రత్యేక సహాయం చేస్తుందని తెలిపారు.సూర్యాపేటలో నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం సందర్భంగా తొలి మూడు రోజుల పాటు సాధారణంగా ఉండే 3 శాతం సేవా రుసుముకు బదులుగా కేవలం 1.5శాతం ప్రత్యేక సేవా రుసుముతో సేవలు అందిస్తుందని తెలిపారు.ఇప్పటికే 30 వేల మందికి పైగా వినియోగదారులకు సేవలందించిన డ్రూ గోల్డ్ దేశవ్యాప్తంగా తన విస్తరణను వేగవంతం చేస్తుందని తెలిపారు. 2027 మార్చి నాటికి మరో 15 కొత్త బ్రాంచీలను ప్రారంభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్ లోకి కూడా అడుగుపెట్టాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్ శ్రీనాథ్, బ్రాంచ్ మేనేజర్ మహేష్, సిబ్బంది శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రేగా కాంతారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

– మహిళల పట్ల లైంగిక వేధింపుల వ్యవహారాన్ని ఖండించిన కాంగ్రెస్ నాయకులు.

**బూర్గంపహాడ్ ఆగస్టు 03 (జనంసాక్షి)**

మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావుపై నమోదైన లైంగిక వేధింపుల కేసు నేపథ్యంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మహిళల పట్ల ఎలాంటి వేధింపులు, అనుచిత ప్రవర్తన జరిగినా వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించబోమని స్పష్టం చేశారు. బి ఆర్ ఎస పార్టీ మాజీ ఎమ్మెల్యే, విప్ గా, బి ఆర్ ఎస పార్టీ జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన రేగా కాంతారావు కు మహిళల పట్ల ఉన్న గౌరవ మర్యాదలు ఏ పాటివో ప్రజలు తెలుసుకొని తగిన గుణపాఠం నేర్పాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్నారు. నిష్పాక్షికంగా, వేగంగా విచారణ జరిపి, చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను కోరారు. మహిళల గౌరవం, భద్రతకు భంగం కలిగించే చర్యలను సమాజం సహించదని పేర్కొంటూ, బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, ఎవరి హోదా, రాజకీయ నేపథ్యం కారణంగా విచారణలో ఎలాంటి మినహాయింపులు ఉండకూడదన్నారు. మహిళల భద్రతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇలాంటి ఘటనలపై కఠిన వైఖరితో వ్యవహరిస్తామని పూలపల్లి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, సారపాక సర్పంచ్ గుగులోతు శివరాం కిషోర్ నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ బాదం వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణ సాగర్ సర్పంచ్ తాటి వాణి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, సుగుణ, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, యువజన నాయకులు ఎడమకంటి సుధాకర్ రెడ్డి, భజన ప్రసాద్, వారాల వేణు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తిరుపతి చంటి, నిమ్మల హరీష్, సోషల్ మీడియా దునుకు రాము, చెప్పా రాజు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

### గడ్డం వెంకటేష్, పల్లె మధుకృష్ణ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

**చౌటుప్పల్ ఆగస్టు 3(జనంసాక్షి )**

మండల వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో మండల మహాసభలో ముఖ్యాతిదులుగా పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నాయి అట్టి పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో యాజమాన్యాలు సుముఖత చూపడం లేదని బయట ప్రాంతం నుండి ఒరిస్సా బీహార్ మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ అనేక ప్రాంతాల నుండి వలస కూలీలను తీసుకువచ్చి స్థానిక యువతకు న్యాయం చేస్తున్నారని తీసుకు వచ్చిన వలస కూలీలకు చాలీచాలని వేతనాలు ఇస్తూ పరిశ్రమలు నడుపుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాలు మొండిగా ఉన్నాయని వారన్నారు. చౌటుప్పల్ మండలం వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక హైదరాబాదు లాంటి మహానగరాలకు వెళ్లి షాపులలో గుమస్తాలుగా పనిచేస్తున్నారని వారు అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్లో హమాలీ కూలీలుగా పనిచేస్తున్నారని వారు అన్నారు.

అధికారంలోకి రాకముందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి కేవలం 67,472 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని వారు అన్నారు. నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదని నిరుద్యోగ భృతిని ఇప్పటివరకు అమలు చేసిన పాపాన పోలేదని వారు అన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఉన్న కనీసం పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత పక్కదారులు పడుతున్నారని వారు అన్నారు. వెంటనే స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు బోదాసు నరేష్ వీరితోపాటు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ నాయకులు పల్లె శివకుమార్, గండని లక్ష్మీపతి, జంగిలి సాయి, మానే కుమారస్వామి, దబ్బటి భాను, వనం విజయ్ కుమార్, గంగాదేవి రాజు, తుపాకుల సాయి, తొర్పునూరి మల్లేశం, పాపగళ్ళ హరీష్, మాధగోని లింగస్వామి, నక్క లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## స్పందన జూనియర్, న్యూ అరబిందో డిగ్రీ కళాశాలలో ఘనంగా బోనాలు గోరింటాకు పండగ

**నేరేడుచర్ల ఆగస్టు 3 (జనంసాక్షి) :**

పట్టణంలోని న్యూ అరబిందో డిగ్రీ కళాశాల స్పందన జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో సంయుక్తంగా సోమవారం బోనాలు గోరింటాకు పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి కరస్పాండెంట్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన తెలంగాణలో బోనాల పండుగ విశిష్టతను తెలియజేయడానికి సహ పాఠ్య కార్యక్రమలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు విద్యార్థులు సంప్రదాయ బద్ధంగా బోనాలను ఎత్తుకొని ఆటపాటలతో నిర్వహించిన సంబరాలు, ఆషాడ మాసం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న మెహేంది కార్యక్రమం పలువురిని అలరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్ కుమార్ రెడ్డి కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, సైదిరెడ్డి వెంకటేశ్వర్లు శ్రీనివాసచారి,నాగ ప్రసాద్ సతీష్, ప్రభాకర్, బాలకృష్ణ, నగేష్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కొప్పుల లింగారెడ్డి ఇండ్ల శ్రీధర్, కట్టనలిని,సింధు, రేణుక సుజాత పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

### - ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్

### - పి.ఏ.పల్లి లో శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ ప్రారంభం

**పి.ఏ.పల్లి,ఆగష్టు 03(జనంసాక్షి):**

పి.ఏ.పల్లి మండల కేంద్రంలో శిరసువాడ హరి ప్రసాద్ నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ దుకాణాన్ని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.బి రాథోడ్ సోమవారం ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని తల్లిదండ్రులకు భారం కాకూడదని ఆయన అన్నారు.ప్రతి వ్యాపారంలో వస్తువుల నాణ్యత,నిజాయితీ,వినియోగదారుల నమ్మకం ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్,కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ శిరసువాడ శ్రీనయ్య,ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షుడు బండి నరేష్,సభ్యులు భిక్షమయ్య, శ్రీను,అల్తాఫ్, వెంకటేష్, ఇబ్రహీం,నాగార్జున్,అనిల్,నాగేష్,అజయ్,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయంలో దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు

చౌటుప్పల్ ఆగస్టు 3(జనంసాక్షి)

శ్రీ ఆందోల్ మైసమ్మ 21వ బోనాలోత్సవాలలో భాగంగా మూడవరోజు ఆందోళ్ మైసమ్మ దేవాలయం లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యనిర్వహణాధికరి సల్వది మోహన్ బాబు,ఆలయ చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి శ్రీ రామలింగేశ్వర స్వామి దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ని సన్మానించి అమ్మవారి ఫోటో ను జ్ఞాపిక అందజేయడం జరిగింది. శ్యాంసుందర్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ సుక్క రవీందర్,ఫక్కిరు వంశీధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బుర్ర శివకుమార్ గౌడ్,ఆలయ ధర్మకర్తలు జొన్నగంటి దాసు, ఈడ్దుల బాబు యాదవ్,మన్నే మహేందర్ బేతల నర్సింహ్మా,వెంకిరాల శివచారి,



కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్కాజిగిరి నర్సింహ్మా, ముదిగొండ మహేష్ సిల్వేరు సాయి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

**నేరేడుచర్ల ఆగస్టు 3 ( జనంసాక్షి):**

జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు,నేరేడుచర్ల యస్ ఐ గోపాల్ రెడ్డి సూచనలతో సోమవారం మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో షీ టీమ్స్,డ్రగ్స్,సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మురళిచారి మాట్లాడుతూ సైబర్ మోసగాళ్ళ వలన మోసాలకు గురి కావద్దని ,బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలన్నారు.విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారిచే చక్కటి సాంస్కృతిక, పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉమారాణి,మహిళా హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ,కానిస్టేబుల్లు ఆనంద్,యాకూబ్,కళాబృందం ఇంచార్జి యల్లన్న ,సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ, గురులింగం, సత్యం,నాగార్జున,విద్యార్థినిలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి..

## గుండె పోటుతో బేకరీ యజమాని మృతి..

**నల్లగొండ,ఆగస్టు 3,(జనం సాక్షి):**





నల్లగొండ జిల్లా కేంద్రంలో నిన్న అనగా ఆదివారం అర్ధరాత్రి సమయం లో మిర్యాలగూడ రోడ్డులో బైక్ పై వెళ్తున్న యువకుడు షారుఖ్ ప్రమాద వశాత్తు క్రింద పడి తలకు బలమైన గాయం కావడం తో స్థానిక యువత ప్రభుత్వ ఆసుపత్రిలో తీసుకెళ్లిలోపు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారణ చేశారు.షారుక్ నల్లగొండ కోర్టులో ప్రముఖ అద్వకేట్ వద్ద పని చేస్తున్నాడు అని సమాచారం.

**గుండె పోటుతో బేకరీ యజమాని:**

ప్రకాశం బజరులో పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న స్మార్ట్ బేకరీ యజమాని గుండె పోటు రావడం తో అర్ధరాత్రి సమయంలో కుప్పకూలిపోయాడు స్థానిక యువకులు చూసి అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ అప్పుడు డ్యూటీ లో డాక్టర్లు ఎవరు అందుబాటులో లేకపోవడంతో స్థానిక అంబులెన్స్ డ్రైవర్ సోహైల్ తన చాతుర్యం తో సీపీఆర్ చేసాడు అలాగే అక్కడ కి చేరుకున్న డాక్టర్లు యువకులు పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టిన ప్రాణం కాపడలేక పోయారు.ఇద్దరి ప్రాణాలు కోల్పోయిన కారణంగా నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి పెద్ద ఎత్తున ఇద్దరి స్నేహితులు, బంధువులు చేరుకున్నారు.అక్కడ వాతావరణం వారి కుటుంబ సభ్యుల అరణ్య రోధనతో నిండిపోయింది.అందరిని కంటతడి పెట్టించింది.

# రోటరీ రివర్‌సైడ్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకారం

## ● సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తాం ● డా. మల్లంపాటి నరసింహారెడ్డి

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి)**
రోటరీ క్లబ్ ఆఫ్ రివర్‌సైడ్ భద్రాచలం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం స్థానిక గోదావరి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. రోటరీ పూర్వ గవర్నర్, ఇన్‌స్టాలేషన్ అధికారి డా. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. క్లబ్ అధ్యక్షుడిగా డా. మల్లంపాటి నరసింహారెడ్డి, కార్యదర్శిగా డా. ప్రశాంత్ పోతురాజు, కోశాధికారిగా దొబ్బల రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డా. మల్లంపాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజానికి మరింత చేరువయ్యేలా సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీసీ లిమిటెడ్ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ రోటరీ సంస్థలు సమన్వయంతో సేవాభావాన్ని మరింత పెంపొందిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ప్రత్యేక ఆహ్వానితుడు భద్రాచలం డీఎస్పీ మాచర్ల అరుణ్‌కుమార్



మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అసిస్టెంట్ గవర్నర్ కోటేరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నూతన సభ్యుల చేరిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వచ్చే రోటరీ సంవత్సరానికి క్లబ్ అధ్యక్షుడిగా బాచినేని రామకృష్ణ ఎన్నికైనట్లు డా. బూసిరెడ్డి శంకర్‌రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ పీఆర్వో చెంగల్ రావు, క్లబ్ పూర్వాధ్యక్షులు మంగళగిరి హనుమంతరావు, డా. మడిపెద్ది రమేష్‌బాబు, ధనకొండ రాఘవయ్య, గంజి సంపత్‌తో పాటు పలువురు సభ్యులు, ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.



## పిల్లలలో అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేయండి

### జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం

**కామేపల్లి,ఆగస్టు 3 (జనంసాక్షి):**
విద్యార్థుల అభ్యసన ఫలితాల సాధనే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం జిల్లా అకాడమిక్ అధికారి ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని సోమవారం ముచ్చర్ల- జాస్తి పల్లి హైస్కూల్ ను వారు సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.వంట చేసే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వంట పాత్రలను కూడా శుభ్రం చేసుకున్న తర్వాత మాత్రమే వంట ప్రారంభించాలని సూచించారు.పక్కపక్కనే ఉన్న ముచ్చర్ల జాస్తిపల్లి ప్రాథమిక పాఠశాలల పిల్లలను ఒకే దగ్గర ఉంచి బోధనాభ్యాసన ప్రక్రియలను నిర్వహించాలని మండల విద్యా శాఖ అధికారి కి సూచించారు.ఆ పాఠశాలల హెచ్‌ఎం లు,ఏపీసి సర్పంచ్ ల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు.

# సర్‌లో ఎక్కువ శాతం ఓటర్లు పాల్గొనేలా చూడాలి

## - బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి) :**
ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో ఎక్కువ మంది ఓటర్ల వివరాల ఫారాలను తప్పనిసరిగా బీఆర్ఎస్ బీఎల్ఏలు పూర్తి చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. భద్రాచలంలో సోమవారం బీఎల్ఏలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్ ప్రక్రియ పూర్తి చేసేందుకు ఈ నెల 10 వరకు గడువు పెంచినందున మిగిలిన ఓటర్లను నమోదు చేయించాలని ఆదేశించారు. ఓటర్లకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలని కోరారు. వార్డుల వారీగా క్రమం తప్పకుండా సర్ ప్రక్రియను పూర్తిగా



విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ సానుభూతిపరుల ఓట్లు గల్లంతు కాకుండా తగిన జాగ్రత్తలు వహించాలని, ఓటర్లకు సంబంధించి తగిన పత్రాలను సైతం సమకూర్చేందుకు, సమర్పించేందుకు బీఎల్ఏలు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, కోటగిరి ప్రబోద్‌కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కావూరి గోపీలు పాల్గొన్నారు.

## సున్నం రాజయ్యతో పాటు ఇద్దరు నేతలకు సిపిఎం నివాళి

**బూర్గంపహాడ్ ఆగస్టు 03(జనంసాక్షి)**
సిపిఎం బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రాజయ్య ఆదివాసీలు, గిరిజనులు, ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు.అదేవిధంగా ఆగస్టు 3న మరణించిన సీఐటీయూ బూర్గంపాడు కన్వీనర్ బర్ల తిరపతయ్య, గుండంగట్టు అప్పారావులకు కూడా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్.కె. అబీద్, కనకం వెంకటేశ్వర్లు, సాహిదా, శాఖమూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## పొన్నెకల్ భూ సేకరణ గ్రామసభకు హాజరైన డిప్యూటీ కలెక్టర్

**కామేపల్లి,ఆగస్టు 3 (జనంసాక్షి):**
కామేపల్లి మండలంలోని పొన్నెకల్ గ్రామంలో జరిగిన ఎస్ ఆర్ ఎల్ ఐ పి పంపిణీ కాల ప్యాకేజీ గ్రామ సభకు భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సదానందం హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసే కన్నా తక్కువ గురించి వివరించారు.పెగ్ మార్క్ మార్కింగ్ పని ప్రారంభమైందని అధికారులు ఆయనకు వివరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు,ఆర్ ఐ విజయ భాస్కర్ గ్రామ సర్పంచ్ గుగులోత్ భూమిక తదితరులు పాల్గొన్నారు.



# మచ్చలేని మహనీయుడు సున్నం రాజయ్య

## సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి)**
ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ, నిజాయితీతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన కోరుకున్న ఘన నివాళి అని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సున్నం రాజయ్య ఆరో వర్ధంతి సందర్భంగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లోని రాజయ్య, కుంజా బొజ్జి స్తూపాల వద్ద సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సున్నం రాజయ్య అవినీతి మచ్చలేని నాయకుడిగా ప్రజలను అంటిపెట్టుకొని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో సైతం తన మాతృభాషలోనే గళమెత్తి ప్రభుత్వాన్ని నిలదీసిన నాయకుడు రాజయ్య అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీసే విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలంపై పడే ప్రభావాన్ని రాజయ్య ముందుగానే హెచ్చరించారని, ప్రస్తుతం ఆ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.



భద్రాచలాన్ని ముంపు నుంచి కాపాడేందుకు రాజయ్య ఆమరణ నిరాహార దీక్షలు సహా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. అలాగే కరకట్ట బలోపేతం, ఐదు గ్రామ పంచాయతీల విలీనం వంటి అంశాల్లో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గానికి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సున్నం రాజయ్య అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా కృషి చేశారని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సమస్యల పరిష్కారానికి విశేషంగా ఉద్యమించారని తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ లో లీడర్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగ, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకట రామారావు, పట్టణ కమిటీ సభ్యులు చాట శ్రీను తేజలు పాల్గొన్నారు

# సింగారం గ్రామంలో బాలుడి మృతి ఘటనపై జిల్లా ఆరోగ్య శాఖ తక్షణ చర్యలు





**అశ్వాపల్లి ఆగస్టు 3(జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు సింగారం గ్రామం సందర్శనం.ఈ సందర్భంగా, జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రతాప్, మలేరియా కార్యక్రమ అధికారి డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ.ఆధ్వర్యంలో సింగారం గ్రామంలో 9 సంవత్సరాల బాలుడి మృతి ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించబడిందని తెలిపారు.అశ్వాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సింగారం గ్రామాన్ని సందర్శించి,బాలుడి కుటుంబ సభ్యులను గ్రామస్తులను వివరాలు అడిగి సేకరించారు తెలిపారు ఈ ఘటనకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,జిల్లా కలెక్టర్ ప్రజారోగ్య సంచాలకులకు రిపోర్టు పంపించామని అన్నారు.అదేవిధంగా గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టామని గ్రామమంతటా బ్లీచింగ్ పౌడర్ స్ప్రే,యాంటీ లార్వల్ చర్యలు చేపట్టడంతో పాటు ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు సుమారు170మంది గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని రాపిడ్ డయాగ్నస్టిక్ టెస్టులు(ఆర్ డి టి )పరీక్షలు అవసరమైన వారికి నిర్వహించడం జరిగిందన్నారు పరీక్షల ద్వారా గుర్తించిన రోగులకు మందులు అందించడం జరిగిందని అలాగే జ్వరాల పర్యవేక్షణ, దోమల నివారణ చర్యలు,ప్రజలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గోపీలాల్, సీహెచ్ఓ నాగభూషణం, ఏఎంఒ గొంది వెంకటేశ్వర్లు, డీపీఎంఒ పాయం శ్రీనివాసరావు, సర్పంచ్ ఉమ దంపతులు, హెచ్ ఈ రమాదేవి,అశ్వాపల్లి పీహెచ్‌సీ వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## మానవాళిలో సత్ప్రవర్తనతోనే
# సమాజంలో ప్రశాంతత

**మధిర, ఆగస్ట్ 03 (జనంసాక్షి) :**
మత సామరస్యం, దైవభక్తితోనే ముందుకు సాగాలని ఆధ్యాత్మిక గురువు హజ్రత్ ముఫ్తి అహ్మదుల్లా,తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ పిలుపునిచ్చారు. సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించడమే తమ సంఘం ముఖ్య ధ్యేయమని వారు స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు గ్రామంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మసీదును ఆదివారం వేడుకగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ధార్మిక సభలో వారు మాట్లాడుతూ,మానవులలోని స్వార్థాన్ని, చెడును రూపుమాపి అందరినీ సన్మార్గంలో నడిపించే కేంద్రంగా ఈ పవిత్ర ప్రార్థనా మందిరం నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ ప్రాంగణం నుంచి వెలువడే మంచి భావాలు,సత్ప్రవర్తన ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయని వారు ఆకాంక్షించారు.మత సామరస్యం,దైవభక్తి, పరస్పర ఆప్యాయతలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు, అయితం వెంకటేశ్వరరావు, ఐక్య సంఘం నాయకులు షేక్ గాలిబ్ సాహెబ్, గ్రామ ప్రజలు, ముస్లిం సోదరులు, వివిధ మండలాలకు చెందిన తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**కల్లూరు ఆగస్టు 03(జనం సాక్షి)**
మధ్యాహ్నం భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం 10వేలు ఇస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని అమలు పరచాలని కోరుతూ కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వమే గ్యాస్, కోడిగుడ్డు, నిత్యవసరాలు ,సరఫరా చేయాలని మెనూ ఛార్జ్ ఒక్కో విద్యార్థికి 25 రూపాయలు చెల్లించాలని, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని ,కోరుతూ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ రమేష్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పాగా సత్యవతి, కార్మికులు ధనమ్మ, నాగలక్ష్మి ,వెంకటలక్ష్మి, అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు నా దృష్టికి తీసుకురండి
### డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి చందన

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి)**
జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని వస్తే సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన వర్కర్లకు సూచించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నూతనంగా డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డైలీ వేజ్ వర్కర్ల సంఘం తరపున ఆమెకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైలీ వేజ్ వర్కర్లు పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకొని రాగా డైలీ వేజ్ వర్కర్లు చాలా శ్రమపడి కష్టంతో కూడిన పనులు చేస్తున్నారని, మీ కష్టానికి మీ శ్రమకు తగ్గట్టు పెండింగ్లో ఉన్న వేతనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటానని ఆమె వర్కర్లకు సూచించారు. డైలీ వేజ్ వర్కర్లకు సంబంధించిన ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకొని రావాలని యూనియన్ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రాజు, మహిళా అధ్యక్షులు రమకళ, సుజాత, ఉపాధ్యక్షులు తాటి ఉమా, కార్యదర్శి సోడియం బాబురావు, సహాయ కార్యదర్శి పూణ్యం సమ్మక్క, సలహాదారుడు బత్తుల శ్రీను, ఆర్గనైజర్లు విజయలక్ష్మి, వీరాస్వామి, బాబురావు పాల్గొన్నారు.





## నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

**కల్లూరు ఆగస్టు 03 (జనంసాక్షి)**
జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరు లోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మదుపల్లి లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. యూనివర్సిటీలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, చేస్తున్నారని పేర్కొన్నారు.కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్సిటీలలో నియమకాలు చేస్తుందని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా నూతన విద్యావిధానం ఏ విధంగాఅమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామాలయంకు కలర్ ప్రింటర్లు విరాళం

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంకు రెండు కలర్ ప్రింటర్లను రాజమండ్రికి చెందిన వీరబ్రహ్మానందస్వామి తరపున స్థానిక సాయిబాబా ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, కడాలి నాగరాజులు సోమవారం దేవస్థానం ఈఓ కె.దామోదర్‌రావుకు అందజేశారు. రెండు నెలల క్రితం ఆలయంకు వచ్చిన సమయంలో తాను రూ.3.5 లక్షల విలువైన బ్రాస్లెట్ పోగొట్టుకోగా దేవస్థానంకు చెందిన అధికారులు దానిని వెతికి మాకు అప్పగించారు. తనకు ఎంతో విలువైన బంగారు బ్రాస్లెట్ తిరిగి దొరకడం స్వామివారి అనుగ్రహంగా భావించిన వీర బ్రహ్మానంద స్వామి, ఆ కృతజ్ఞతకు గుర్తుగా దేవస్థానానికి రెండు కలర్ ప్రింటర్లను విరాళంగా అందజేశారని వారు తెలిపారు.






## గిరిజన దర్బార్‌లో అందజేసే దరఖాస్తుదారులు
# పూర్తి సమాచారంతో ఉండాలి

**❍ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి)**
గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే ఆదివాసి గిరిజనులు వారికి సంబంధించిన గుర్తింపు పత్రాలతో పాటు వారి సమస్యలు అర్థమయ్యే విధంగా లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తప్పకుండా అందించడానికి కృషి చేస్తామని సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఎస్ డి సి ఆనంద్ కుమార్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏడిఎంహెచ్వో సైదులుతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, సంబంధిత అధికారులకు పంపుతూ ,అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో దాదాపు 150 పైగా దరఖాస్తులు వచ్చాయని, గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకంగా ఆన్లైన్లో నమోదు చేసి, విడతల వారీగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, మిషన్ భగీరథ ఏ ఈ ఈ వసుంధర, మేనేజర్ ఆదినారాయణ ఇతర విభాగాల సిబ్బంది లింగానాయక్, నరేందర్, విజయ్, జోగారావు, స్వాతి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభలకు అధికారులు హాజరు కావాలి

### చింతిర్యాల సర్పంచ్ ఉషారాణి

**అశ్వాపురం, ఆగస్టు 3 (జనంసాక్షి):**
చింతిర్యాల గ్రామపంచాయతీలో జీపీడీపీలో భాగంగా సోమవారం సర్పంచ్ ఏనిక ఉషారాణి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉషారాణి మాట్లాడుతూ, మండల స్థాయి అధికారులు గ్రామసభలకు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం వల్ల ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శించారు. పంచాయతీలో అనేక సమస్యలు పేరుకుపోయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, గ్రామసభలకు క్రమం తప్పకుండా హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధికి పునాదని పేర్కొంటూ అధికారులు అలసత్వం వీడి గ్రామపంచాయతీలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎకటి పున్నారెడ్డి, వార్డు సభ్యులు కట్టం నాగమణి, ఇర్ప వీరయ్య, కాకా రమేష్, తాటి విజయ, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వ్యవసాయ శాఖ ఏఈ, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



## దళితుల జోలికి వస్తే సహించం

### బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు

**అశ్వాపురం, ఆగస్టు 3 (జనంసాక్షి):**
అశ్వాపురం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ నాయకులు సమావేశమై, ఇటీవల వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల ద్వారా దళితులను కించపరిచే వ్యాఖ్యలు, అవమానకర ప్రచారాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వాటిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ, అధికార మదంతో దళితులను అవమానించడం సరికాదని, ఇటువంటి చర్యలు సమాజంలో అశాంతికి దారితీస్తాయని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఎస్సీ/ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి న్యాయపరంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొర్రెముచ్చు వెంకటరమణ, యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాజేశ్, ఉపసర్పంచ్‌లు, మండల ఎస్సీ సెల్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అశ్వాపురం కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా వంగూరి మధు


**అశ్వాపురం, ఆగస్టు 3 (జనంసాక్షి):**
పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ సూచనలు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల రమేష్ మార్గదర్శకత్వంలో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా వంగూరి మధును ఏకగ్రీవంగా నియమించినట్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రావులపల్లి నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఆవుల రవి, మల్లెలమడుగు సర్పంచ్ మచ్చ నరసింహారావు, మనది ఎంకన్న, బచ్చు వెంకటరమణ, రావులపల్లి నరసింహారావు, పిట్ట ప్రశాంత్, రావులపల్లి చిన్న నరసింహారావు, బొడ్డు శ్రీకాంత్, గుద్దటి నాగ జనార్దన్, బొడ్డు శ్రీను, దినేష్, కదారి హుస్సేను తదితరులు పాల్గొన్నారు.



## విధి నిర్వహణలో మృతి చెందిన పంచాయతీ కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వ భరోసా

**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్ ఎఫ్ బి స్) కింద 20000.ఆర్థిక సహాయం కొరకు సిఫారసు చేశామన్న ఎంపీడీవో తక్షణమే బాధిత కుటుంబానికి 10000 ఆర్థిక సాయం అందజేత**

**ఆళ్లపల్లి ఆగస్టు 3(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని రాయపాడు గ్రామపంచాయతీ కార్మికుడు గత నాలుగు రోజుల క్రితం చనిపోయిన తుమ్మ రాంబాబు కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం గ్రామపంచాయతీ తరుపున 10000 రూపాయలను సర్పంచ్ చిన్న పాపయ్య అందజేశారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించిన కార్మికుని సేవలు మరువలేనివని వారి కుటుంబానికి గ్రామ పంచాయతీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు మండల పరిషత్ అధికారి ఎంపీడీవో ధరావత్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద మృతుని కుటుంబ అత్యవసరాల నిమిత్తం ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం కింద 20వేల రూపాయలు ఆర్థిక సాయం మంజూరు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారులకు సిఫారసు చేసినట్లు తెలిపారు ఆళ్లపల్లి మండల తాసిల్దార్ ఉమారాణి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉండి వారికి ప్రభుత్వ పథకాల ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మృతి చెందిన తుమ్మ రాంబాబు పేరు మీద భూమి పట్టా ఉన్నందున వారి కుటుంబానికి రైతు బీమా వర్తింప చేస్తామని తెలిపారు.




**ఖమ్మం , (జనంసాక్షి):**
"మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు... మచ్చుకైనా లేదు మానవత్వం ఉన్నవాడు..." అనే సినీ గేయం కేవలం పాట కాదు... నేటి సమాజానికి అద్దం పడుతున్న చేదు నిజం. ఒకప్పుడు పిల్లలు, మనవళ్ల కోసం కష్టపడి, కడుపు మాడ్చుకొని ఆస్తులు కూడబెట్టిన పెద్దలు... చివరికి అదే ఇంటి గడప వద్ద పరాయివారిగా మారిపోతున్నారు. వృద్ధాప్యంలో వారికి కావాల్సింది కోట్ల ఆస్తులు కాదు... కడుపునిండా ఒక ముద్ద అన్నం, పలకరించే నాలుగు మాటలు, ఆప్యాయంగా పట్టుకునే ఒక చేయి. అవి కూడా దక్కని దుస్థితి మనసున్న ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. అలాంటి హృదయ విదారక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో చోటుచేసుకుంది.

**పోషణకు ఉంచుకున్న భూమిపైనా కన్ను..!**
90 ఏళ్ల వృద్ధురాలు ఇటీవల కన్నుమూసింది. అప్పటికే తన కుమారుడికి సుమారు 25 ఎకరాల భూమిని ఇచ్చిన ఆమె, వృద్ధాప్యంలో తన పోషణ కోసం మిగిలిన సుమారు ఎనిమిది ఎకరాలను తన పేరునే ఉంచుకుంది. అయితే, ఆ భూమిపైనే కన్నేసి, దశాబ్దం క్రితమే ఆమెకు తెలియకుండా అప్పటి అధికారుల లంచగొండి మనస్తత్వం సహకారంతో తన పేరుకు మార్పించుకున్నాడనే ఆరోపణలు మనవడిపై వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఇప్పుడు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

**బతికుండగా పట్టించుకోలేదు..!**
వృద్ధురాలు బ్రతికున్న రోజుల్లో ఆమెకు కనీసం కడుపునిండా భోజనం పెట్టలేదని, చివరి రోజుల్లో చావుబ్రతుకుల మధ్య ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో కూడా ఒక్కసారి పరామర్శించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చివరికి ఆమెకు ఇంటి నుంచి వెళ్లిపోవాల్సిన పరిస్థితి కూడా ఏర్పడిందని చెబుతున్నారు. చివరికి ఆమె ఖర్మకాండము కూడా చేయలేదు ఈ దగుల్బాజీ మనవడు. తన నాయనమ్మ బతికుండగా ఎప్పుడు మరణిస్తుందా అని ఎదురుచూసిన వాడు ఈ కఠిన హృదయుడు.

**తండ్రికీ అదే గతి..!**
గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం, తన సొంత తండ్రిని కూడా ఆదరించి చూసుకోలేదనే విమర్శలు ఉన్నాయి. చివరి రోజుల్లో ఆయన ఆసుపత్రిలో మరణించినప్పుడు మృతదేహాన్ని తీసుకెళ్లడానికి కూడా రాలేదని స్థానికులు వాపోతున్నారు. తండ్రికి దక్కని ఆదరణ... నాయనమ్మకూ దక్కలేదని గ్రామంలో చర్చ జరుగుతోంది. తండ్రికి సైతం కర్మకాండలు చేయలేదు.

**ఇప్పుడు ఆస్తి కోసం పోరు..!**
బతికున్నప్పుడు ఒక ముద్ద అన్నం పెట్టని చేతులు... ఇప్పుడు అదే వృద్ధురాలి ఆస్తి కోసం పాకులాడటం చూసి గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రేమను పంచాల్సిన బంధాలు, ఆస్తి దగ్గరికి వచ్చేసరికి ఎంత క్రూరంగా మారతాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు కుటుంబం కోసం జీవితమంతా అర్పించిన ఓ అవ్వ... చివరికి ప్రేమ కోసం ఎదురు చూస్తూ కన్నుమూసింది. వెనుక మిగిలింది ఎనిమిది ఎకరాల భూమి వివాదం మాత్రమే కాదు... మానవత్వం చనిపోతే బంధాలు ఎంత వెలితిగా మారతాయో చెప్పే మౌన గాథ.

## ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించాలి..

## 7 రోజులు గడువు



**చందూరు, ఆగస్టు 3 (జనంసాక్షి)**
చందూరు మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ రోడ్డు వెంట ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన మెట్లు, రేకుల షెడ్లు, ర్యాంపులు, ఇతర తాత్కాలిక, శాశ్వత నిర్మాణాలను షాపులు, ఇళ్ల యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో కోరారు. పాదచారుల సౌకర్యం, భద్రత, ట్రాఫిక్ రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఫుట్‌పాత్‌లను ఆక్రమణలకు దూరంగా ఉంచాలన్నారు. ఇందుకు సంబంధిత యజమానులకు ఏడు రోజుల గడువు విధించినట్లు తెలిపారు. గడువులోగా ఆక్రమణలు తొలగించకపోతే మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఆక్రమణలను తొలగించడంతో పాటు, అందుకు అయ్యే ఖర్చు, వర్తించే జరిమానాలను సంబంధిత యజమానుల నుంచే వసూలు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు సహకరించి మెయిన్ రోడ్లను ఆక్రమణ రహితంగా ఉంచాలని కోరారు.




**మణుగూరు, ఆగస్టు 03 (జనంసాక్షి):** మణుగూరులోని పీకేఓసీ-2 (ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్) డిప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కే కేటాయించడం పట్ల కార్మికులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకుల నుంచి భారీ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. జెన్‌కోకు కాకుండా సింగరేణికే దక్కేలా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం సింగరేణికి రూ. 1.20 లక్షల కోట్ల విలువైన తాడిచర్ల-2 ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌లను నేరుగా కేటాయించిన సంగతి తెలిసిందే. తాజాగా పీకేఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ కూడా సింగరేణికే దక్కడంతో మణుగూరు పరిసర ప్రాంత ప్రజలు సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**ప్రయోజనాలు :**

ఈ డిప్ సైడ్ బ్లాక్ ద్వారా సింగరేణి సంస్థకు సుమారు 180 మిలియన్ టన్నుల అదనపు బొగ్గు రిజర్వులు సమకూరుతాయి. ఈ కొత్త ప్రాజెక్ట్ ప్రారంభం కావడం వల్ల దాదాపు 2,000 మందికి పైగా కొత్తగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా లభించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీల రూపంలో భారీగా రాబడి పెరుగుతుంది. ఈ మైన్ లభ్యతతో సింగరేణి సంస్థ రాబోయే 35 సంవత్సరాల పాటు ఏటా నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవడానికి భవిష్యత్ అభివృద్ధికి బలమైన వనరుగా మారబోతోంది.

**సింగరేణి ఆధారిత జీవనం:**

ఓసి టు డిప్సైడ్ బ్లాక్ సింగరేణికి కేటాయించకపోతే మణుగూరు మనుగడ ప్రశ్నార్థకంగా మారబోతుందేమోనని వివిధ పార్టీ నాయకులు ప్రజలు తీవ్ర ఆందోళనలో గడిపారు. మణుగూరులో మెజారిటీ కుటుంబాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సింగరేణి సంస్థపైనే ఆధారపడి బతుకుతున్నాయి. కొత్త మైన్ పీకేఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్ కేటాయింపుతో రాబోయే 30-35 ఏళ్ల వరకు ఇక్కడి ప్రజల ఉపాధికి ఎటువంటి ఢోకా ఉండదు. గనుల విస్తరణ వల్ల హోటళ్లు, రవాణా (ట్రాన్స్‌పోర్ట్), కిరాణా ఇళ్ల అద్దెల రూపంలో స్థానిక వ్యాపారులకు మంచి ఆదాయం లభిస్తుంది. గత కొంతకాలంగా వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారస్తులకు ఇదో తీపి కబురు. సింగరేణి కార్మికులు యూనియన్ నాయకులు ప్రజా ప్రతినిధులు పట్టణ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. మణుగూరు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, సిపిఐ, ఏఐటియుసి, ఐ ఎన్ టి యు, సీఐ టి యు కార్మిక సంఘాలు, బిజెపి, బి ఆర్ ఎస్ నాయకులు, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రాపర్తి నగర్ డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలి

**○ గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

**○ నాసిరకం పనులపై కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**ఖమ్మం, (జనంసాక్షి) :**

ఖమ్మం నగరంలోని 50వ డివిజన్ రాపర్తి నగర్ బైపాస్ మెయిన్ రోడ్డులో చేపట్టిన ప్రధాన డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు స్థానికులు వినతిపత్రం అందజేశారు. సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులు గత మూడు నెలలుగా నత్తనడకన సాగుతున్నాయని వారు పేర్కొన్నారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు నిర్మాణం పూర్తయిన ప్రాంతాల్లో క్యూరింగ్ కూడా చేయలేదని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలు ఉన్న ప్రాంతాల్లో డ్రైనేజీ నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసి మిగతా భాగంలో మాత్రమే పనులు చేపట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు అసంపూర్తిగా వదిలేసిన ప్రాంతంలో మట్టి కొట్టుకుపోవడంతో సుమారు రూ. 7 లక్షల విలువైన జనరేటర్ డ్రైనేజీలో పడిపోయిందని, ఈ ఘటన ఇప్పటికే వార్తల్లో కూడా వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. డ్రైనేజీ పనులు ప్రారంభమైనప్పటి నుంచి పలువురు వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురయ్యారని, ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఇతర మార్గాల ద్వారా చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాల మార్పిడి కోసం మున్సిపాలిటీ రూ. 9 లక్షల చెక్కు విడుదల చేసినప్పటికీ ఖాతాలో నిధుల కొరత కారణంగా చెక్కు పాస్ కాకపోవడంతో స్తంభాల మార్పిడి జరగక పనులు నిలిచిపోయాయని తెలిపారు. దీంతో గత మూడు నెలలుగా రోడ్డు వెంట ఉన్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూస్తూ అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితికి చేరుకున్నారని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తొలగించడంతో పాటు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, భద్రతా చర్యలు పాటించని కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వినతిపత్రం ద్వారా కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాపర్తి నగర్ స్థానికులు సూరపనేని బాబు రావు, గుడిపూడి వీరయ్య, కొమ్మినేని వీరయ్య, కొల్లి అశోక్, లోకం రమేష్, పట్నం సుబ్బారావు, రాపర్తి రవికుమార్, అరవింద్ కుమార్, రాజా మోహన్, మల్లెల వీరభద్రం తదితరులు ఉన్నారు.






**నూతనంగా ఎంపికైన ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు**

## నియామక పత్రాలు అందజేత

**పి.ఏ.పల్లి మండల విద్యాధికారి దన్నె రాజు**

**పి.ఏ.పల్లి,ఆగస్టు 03(జనంసాక్షి):**

పి.ఏ.పల్లి మండలంలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లుగా నూతనంగా ఎంపిక కాబడిన ఉపాధ్యాయులకు పి.ఏ.పల్లి మండల విద్యాధికారి దన్నే రాజు సోమవారం నాడు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ కె జి,యూకేజి చదివే చిన్న పిల్లలకు ఆట,పాటల ద్వారా ప్రాథమిక జ్ఞానం సామాజిక నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పించాలని బోధకురాలకు సూచించారు. ప్రాథమిక పాఠశాల పి.ఏ.పల్లి కట్టెబోయిన జ్యోతి, బాలాజీ నగర్ రమావత్ జానకి,పోతిరెడ్డిపల్లి వాడపల్లి మహేశ్వరి లు నియమించబడ్డారు. ఆయన వెంట ఎంఆర్సి సిబ్బంది వెంకట్,ప్రేమ్, జహంగీర్,లచ్చిరాం ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, ఆగస్టు 3 (జనంసాక్షి)** స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు సంవత్సరములుగా వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న కట్టంగూరి నర్సయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యనికి గురై మృతిచేందాడు. సోమవారం మృతుని దశ దిన కర్మ సందర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొని మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 21 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపాక నాగేందర్ , సైదారెడ్డి , గోపి , శ్రీనివాస్ ,విజయనిర్మల , వెంకటేశ్వర్లు , స్వామి, నవీన్ కుమార్ , కవిత , శివాజీ , చంద్రకళ ,మల్లేశం, లక్ష్మి, వెంకటేశం ,గులాం జిలాని , లింగయ్య ,స్వామి రాజ్ , శారద, రవీందర్ ,ఎం డి . అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో రాష్ట్రస్థాయి భజన పోటీలు ఘనంగా ప్రారంభం

**○ వివిధ రాష్ట్రాల నుంచి భజన బృందాల రాక.. ○ భక్తి పారవశ్యంలో మునిగిన ఆలయ ప్రాంగణం..**

**భద్రాచలం ఆగస్టు 03 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ కల్పవృక్ష నరసింహ స్వామి వారి దివ్యసన్నిధిలో డా. కృష్ణచైతన్య స్వామి ఆధ్వర్యంలో ధర్మ పరిరక్షణ, భారతీయ సనాతన సంప్రదాయాల పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్రస్థాయి భజన పోటీలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల నుంచి భజన బృందాలు పెద్ద సంఖ్యలో హాజరై తమ భక్తి గానాలతో భక్తులను అలరించాయి. సాంప్రదాయ భజనలు, హరినామ సంకీర్తనలు, తప్పెట భజనలు, కీర్తనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ప్రతి భజన బృందం తమ ప్రత్యేక శైలిలో శ్రీహరిని కీర్తిస్తూ భక్తి పారవశ్యాన్ని పంచింది. కార్యక్రమాన్ని వీక్షించేందుకు వేలాది మంది భక్తులు తరలిరాగా, చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ భక్తి భావంతో పాల్గొన్నారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీల తొలి రోజే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా డా. కృష్ణచైతన్య స్వామి మాట్లాడుతూ, "భజన అనేది కేవలం పాట కాదు, పరమాత్ముడిని పరవశింపజేసే భక్తి సాధనం. సమాజంలో ధర్మం, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించే గొప్ప మార్గం" అని అన్నారు. యువత భారతీయ సంస్కృతిని తెలుసుకుని భక్తి మార్గంలో నడవాలని, అంతరించి



పోతున్న సాంప్రదాయాలను పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పోటీల్లో పాల్గొన్న భజన బృందాల సభ్యులు మాట్లాడుతూ, భక్తి, సంస్కృతి, ధర్మ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. తమలాంటి భజన బృందాలను ఆహ్వానించి సత్కరించిన డా. కృష్ణచైతన్య స్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జీవితంలో సుస్థిరమైన ఆరంభం కోసం తల్లిపాలు

## ◆బోనకల్ మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ
## ◆ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ

**బోనకల్, ఆగస్టు 03 (జనం సాక్షి):**
మధిర ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని బోనకల్ సెక్టార్ 1 లో భాగంగా బోనకల్ గ్రామంలోనీ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ప్రజలకు అవగాహన కల్పించారు. సమావేశం అనంతరం తల్లిపాల వారోత్సవాల గురించి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా సర్పంచ్ బానోతు జ్యోతి ,ఉపసర్పంచ్ కొండ పాల్గొని తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.





ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. బిడ్డకు తల్లిపాల ప్రాముఖ్యత, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై తల్లులకు , సమాజానికి అవగాహన కల్పించడమే ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం.ఈ ఏడాది నినాదం ప్రభుత్వం "జీవితంలో సుస్థిరమైన ఆరంభం కోసం తల్లిపాలు" అనే నినాదంతో వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు (ముర్రుపాలు) పట్టించడం ప్రారంభించాలి.మొదటి 6 నెలలు బిడ్డకు ఎలాంటి నీరు, తేనె లేదా ఇతర డబ్బా పాలు పట్టకుండా కేవలం తల్లిపాలను మాత్రమే అందించాలి.2 సంవత్సరాల వరకు బిడ్డకు ఆరు నెలల తర్వాత పోషకాహారంతో పాటు రెండేళ్ల వయసు వచ్చే వరకు తల్లిపాలను కొనసాగించాలి. దీనివలన శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా ముర్రుపాలలో ఉండే పోషకాలు బిడ్డకు తొలి వ్యాక్సిన్‌లా పనిచేసి, ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి.సులభంగా జీర్ణమవుతాయి. తల్లిపాలు తేలికగా జీర్ణమవడంతో పాటు పొట్ట సంబంధిత సమస్యలు, మలబద్ధకం దరిచేరవు. శిశువు మేధస్సు , సరైన శారీరక ఎదుగుదలకు తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి.పాలిచ్చే తల్లులలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువ. ప్రసవానంతరం వచ్చే మానసిక ఒత్తిడి, కుంగుబాటు తగ్గుతాయి. పాలివ్వడం ద్వారా శరీరంలోని అదనపు క్యాలరీలు ఖర్చయి, సులభంగా బరువు తగ్గవచ్చు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోతు జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, గ్రామ కార్యదర్శి రాజేశ్వరి, ఉపసర్పంచ్ కొండ, అంగన్వాడి టీచర్లు రమాదేవి, శిరీష, మానస, రత్నకుమారి, ప్రీ ప్రైమరీ టీచర్ వాణి శైలజ, ఆశాలు లీల, అంగన్వాడి ఆయాలు, పలువురు గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మందలపల్లి బస్టాండ్ కు నూతన సిసి రోడ్ నిర్మాణం

**దమ్మపేట ఆగస్టు 3 (జనంసాక్షి):**
దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా మందలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 57 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత మహిళలకు రవాణా భారం తగ్గించేందుకు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,వారి హక్కులు, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు,ఆత్మ కమిటీ చైర్మన్, తహశీల్దార్, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, డిపోమేనేజర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పీసా మొబలైజర్ల అడ్రస్ ఎక్కడ..

# వారు ఉన్నట్టా లేనట్టా..

◆ఏజెన్సీ గ్రామ పంచాయతీల్లో వారే కీలకం..
◆అయినా వారు కనబడరు..
◆అధికారులు పట్టించుకోరు..

**కామేపల్లి,ఆగస్టు 3 (జనం సాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోనిఏజెన్సీ ప్రాంతమైన గ్రామపంచాయతీలో కీలక విధులు నిర్వహించాల్సిన పీసా మొబలైజర్లు... అడ్రస్ లేకుండా పోయారు.... వారు కనపడరు... అధికారులు పట్టించుకోరు ...ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు అవగాహన కల్పించడానికి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో పీసా మొబలైజర్ల ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఏజెన్సీ లోని ప్రతి గ్రామ పంచాయతీకి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కొక్కరిని నియమించారు. వీరు గ్రామ పంచాయతీల్లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి గ్రామ సభలకు గిరిజనులు హాజరయ్యేటట్లు చూడాలి గ్రామ సభలను బలోపేతం చేయడానికి సభలు, సమావేశాలు ఏర్పాటు చేయడం ఉపాధి హామీ పథకం,గిరిజన సంక్షేమ పథకాలు గ్రామ సభల ద్వారా జరిగేటట్లు చూసి గిరిజనులకు అవగాహన కల్పించడం పిసా మొబలైజర్ల బాధ్యత భూమి,ఆటవి హక్కులు, గిరిజనుల ఇతర సమస్యలను గ్రామసభలో చర్చించి అనుమతులు తీసుకోవటం గ్రామాల్లో ఎస్ హెచ్ జి,వాటర్ కమిటీలు,స్కూల్ కమిటీలను గ్రామ సభ ఆధీనంలోకి తేవడం వీరి ప్రధాన బాధ్యత... ఇంతటి కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సిన పీసా మొబలైజర్లు గ్రామాల్లో కనీసం కనిపించిన దాఖలాలు లేవు. మండలంలోని 24 గ్రామ పంచాయతీలు ఉండగా అధికారుల లెక్కల ప్రకారం కేవలం 10 గ్రామాలకే పీసా మొబలైజర్లు ఉన్నట్లు మిగతా 14 గ్రామ పంచాయతీ లకు లేరని మండల అధికారులు తెలిపారు.ఈ గ్రామ పంచాయతీలో ఉన్న పిసా మొబలైజర్లు కనీసం ఆయా గ్రామ పంచాయతీలు నిర్వహించే గ్రామసభల్లో సర్పంచులు అధికారుల కంటికి కనిపించడం లేదు. వారిని గైడ్ చేయాల్సిన అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. ఇళ్ల వద్ద కూర్చొని ఈ మొబలైజర్లు జీతాలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. దీనిపై మండల పంచాయతీ అధికారి వివిఎస్ శాస్త్రి ని వివరణ కోరగా తన దృష్టికి వచ్చిందని గ్రామపంచాయతీలో ప్రతిరోజు వారు హాజరైనట్లు చర్యలు తీసుకుంటామని ఉల్లంఘించిన వారికి షోకాజు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.మీరు మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు తీసుకున్న ఐదు నెలల తర్వాత వారిపై తీసుకున్న చర్యల గురించి ప్రశ్నించగా ఇప్పుడు చర్యలు తీసుకుంటానని చెప్పడం కోస మెరుపు



# ముచ్చర్ల టు ఏనుకూర్

### ఆర్ అండ్ బి రోడ్‌ను పునర్‌నిర్మించాలి







**కామేపల్లి,ఆగస్టు 3 (జనం సాక్షి):**
కామేపల్లి మండల పరిధిలోనిముచ్చర్ల క్రాస్ రోడ్ నుండి ఏన్కూర్ వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే మరమ్మతు ఏర్పాటు చేయాలని సీపీఎం పార్టీ మండల నాయకుడు బాదావత్ శ్రీను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముచ్చర్ల క్రాస్ రోడ్డు నుండి ఏన్కూరు?వరకు ఉన్న ప్రధాన రహదారిని తక్షణమే మరమ్మతు చేయాలని సీపీఎం మండల నాయకుడు బాదావత్ శ్రీను ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఆయన గత ఐదేళ్లుగా ఈ రహదారి దయనీయ స్థితిలో ఉందని,రోడ్డు మరమ్మతుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు, నిరసనలు నిర్వహించడంతో పాటు సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో ప్రతిరోజూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురై క్రింద పడటంతో దానితోపాటు యాక్సిడెంట్ అవ్వడం ద్వారా కాళ్లు,చేతులు విరగొట్టుకుంటున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిని ఇకనైనా అధికారులు వెంటనే మరమ్మతు చేసి ప్రజలకు సురక్షిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సంబంధిత అధికారులను నిలదీస్తామని బాదావత్ శ్రీను హెచ్చరించారు.

# విషాదంలోనూ మానవత్వాన్ని చాటిన అవయవదాతల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఘన సన్మానం

## జాతీయ అవయవదాన దినోత్సవం సందర్భంగా మానవత్వానికి నిలువెత్తు నివాళి

**నల్లగొండ,ఆగస్టు 3,(జనం సాక్షి):** జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని,అవయవదానం పట్ల సమాజంలో మరింత అవగాహన కల్పించి, మరణానంతరం కూడా అనేక మంది జీవితాలకు వెలుగునిచ్చిన అవయవదాతల కుటుంబాలను గౌరవించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ మరియు లయన్స్ క్లబ్ నల్గొండ ఆధ్వర్యంలో, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హృద్యమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ గారు ముందుగా అవయవదాన ప్రతిజ్ఞ పత్రంపై సంతకం చేసి, అవయవదానం పట్ల తన సంపూర్ణ మద్దతును తెలియజేశారు. అనంతరం అవయవదానం ద్వారా పలువురికి పునర్జన్మ ప్రసాదించిన తొమ్మిది మంది అవయవదాతల కుటుంబాలను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా రూపొందించిన కృతజ్ఞతా పూర్వక ప్రశంసా పత్రాలతో కూడిన ప్రత్యేకమైన ఫోటో ఫ్రేమ్ లను అందజేసి వారి సేవా త్యాగానికి గౌరవ వందనం అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యంత విషాద సమయంలో కూడా తమ ప్రియమైన కుటుంబ సభ్యుల అవయవాలను దానం చేయడానికి అంగీకరించిన ఈ కుటుంబాలు నిజమైన మానవతా మూర్తులని కొనియాడారు. తమ వ్యక్తిగత దుఃఖాన్ని అధిగమించి, తెలియని వ్యక్తుల జీవితాలను కాపాడేందుకు తీసుకున్న ఈ మహోన్నత నిర్ణయం సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అవయవదానం అనేది మరణానంతరం కూడా జీవితాలను నిలబెట్టే మహాదానం. ఒక అవయవదాత అనేక మంది జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతారు. అలాంటి దాత కుటుంబాలను గౌరవించడం సమాజం యొక్క నైతిక బాధ్యత. వారి త్యాగం మరెందరికో అవయవదానానికి స్ఫూర్తిగా నిలుస్తుంది అని కలెక్టర్ అన్నారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వెంటనే సంబంధిత శాఖల అధికారులకు తెలియచేశారు. కుటుంబాలకు ధైర్యం చెబుతూ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ కుటుంబ సభ్యులు చేసిన ఈ మహోన్నత సేవను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది అని భరోసా కల్పించారు. అలాగే భవిష్యత్తులో లయన్స్ క్లబ్ చేపట్టనున్న నేత్రదానం, అవయవదాన అవగాహన కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఇ జిల్లా గవర్నర్ కే.వి ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అశోక్ ఎర్రమాద, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ వి కుమార్, ఐ డొనేషన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ డా. హరనాథ్ కడిమి గారు, కో-ఆర్డినేటర్ లు చిరునోముల చంద్రశేఖర్, కో-ఆర్డినేటర్ కోట సరిత, లయన్స్ సభ్యులు, అవయవదాతల కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అరుదైన గౌరవం తమ జీవితంలో మరపురాని అనుభూతిగా నిలిచిపోతుందని అవయవదాతల కుటుంబ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. తమ కుటుంబ సభ్యుల త్యాగానికి ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ గారు మరియు లయన్స్ క్లబ్ వారు ఇచ్చిన గౌరవం తమకు గొప్ప ఆత్మస్థైర్యాన్ని కలిగించిందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ గారికి, లయన్స్ సంస్థకు మరియు కార్యక్రమ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆగస్టు 10న జరిగే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు

**రామన్నపేట, ఆగస్టు 3 (జనంసాక్షి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 10న నిర్వహించనున్న "జైల్ భరో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని కక్కిరేణి గ్రామంలో కార్మికులతో కలిసి జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక మలుపు తిప్పిన క్విట్ ఇండియా ఉద్యమం ప్రజలకు పోరాట స్ఫూర్తిని, ఐక్యతను అందించిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు ప్రజల హక్కుల పరిరక్షణ, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కార్మిక వర్గ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న "జైల్ భరో" కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా, వర్గ సంఘాల నాయకులు కన్నెబోయిన యాదయ్య , వేముల సైదులు , గ్రామ కార్మికులు బడే సత్తయ్య , కోట వెంకన్న , కిన్నెర రమేష్, కట్ట భిక్షం, నర్సింహ, యశోద తదితరులు పాల్గొన్నారు.





# పూజారులుగా పనిచేస్తున్న కుమ్మరులకు రూ.10వేల జీతం ఇవ్వాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** గ్రామ దేవతల వద్ద పూజారులుగా పని చేస్తున్న కుమ్మరులకు దూప,దీప నైవేద్యం క్రింద నెలకు రూ.10 వేల జీతం ఇవ్వాలని కుమ్మరి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో సంఘ జిల్లా కన్వీనర్ సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుమ్మరి వృత్తిదారులకు వృత్తి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని,కుమ్మరి కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి వృత్తిదారుల సమస్యలను తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు అన్ని జిల్లాల్లో కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా గౌరవ సలహాదారులు వై. వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి రేణుబాబుల సూచనల మేరకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు ఇంచార్జీలను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ గా సలిగంటి వీరేంద్ర,కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్ గా చలిగంటి రామారావు,హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ గా గొట్టం సంజీవ రావు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా కోటమర్తి శ్రీనివాస్ ను ప్రకటించారు. జిల్లా కో కన్వీనర్లు ఖమ్మంపాటి మధు,బాడిశా రామారావు,మాసంపల్లి సైదులు, మద్దికుంట్ల ఎల్లయ్య, యువత విభాగం కన్వీనర్ మద్దికుంట్ల చింటు,వృత్తి దారుల విభాగం కన్వీనర్ కాసుల లింగయ్య, పట్టణ కమిటీ అధ్యక్షులు సలిగంటి నాగయ్య,ప్రధాన కార్యదర్శి సిరికొండ నాగయ్య, కోశాధికారి దరిపెల్లి వెంకన్న, ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి శ్రీను,సహాయ కార్యదర్శి సలిగంటి మోహన్,పట్టణ కుండల అమ్మకందారుల సంఘం అధ్యక్షులు చిలివేరు తాయమ్మ, గంగమ్మ,నాగమ్మ, వెంకటమ్మ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# ఖుదాబక్ష్‌పల్లిలో వి.ఓ. భవన స్థల వివాదంపై అధికారుల పరిశీలన

## ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్, డీపీవో గ్రామ సందర్శన

## ఫోర్జరీ అంశంపై విచారణకు ఎస్ఐకి ఆదేశాలు

**మర్రిగూడ, ఆగస్టు 3 (జనంసాక్షి)**

మర్రిగూడ మండలం ఖుదాబక్ష్‌పల్లి గ్రామంలో వి.ఓ. (విలేజ్ ఆర్గనైజేషన్) భవన నిర్మాణానికి సంబంధించిన స్థల ధృవీకరణ పత్రం ఫోర్జరీ ఆరోపణల నేపథ్యంలో సోమవారం ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ వివేక్, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) తరుణ్ చక్రవర్తి గ్రామాన్ని సందర్శించారు. గ్రామ కంఠం స్థలంలో ప్రతిపాదిత వి.ఓ. భవన నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించిన అధికారులు, స్థల ధృవీకరణ పత్రం జారీ ప్రక్రియ, ఫోర్జరీ ఆరోపణలు, నిర్మాణానికి సంబంధించిన పరిస్థితులపై గ్రామ పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలికితీసి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్‌కు అధికారులు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. ఈ పరిశీలనలో గ్రామ సర్పంచ్ పందుల జయలక్ష్మి, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు -జిల్లా ఎస్పీ కె.నరసింహ

పోలీస్ అధికారులుతో ఫోన్ ద్వారా మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# తప్పుడు కేసులతో పేదలను భయపెట్టి ఇంటి స్థలం ఆక్రమించే యత్నాలు ఆపాలి

## ఫోర్జరీ కేసుపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజాలు వెలికితీయాలి

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్

**మర్రిగూడ, ఆగస్టు 3 (జనం సాక్షి)** ఖుదాబక్ష్‌పల్లి గ్రామంలో బీసీ వడ్డెర సామాజిక వర్గానికి చెందిన కుటుంబం 188 గజాల ఇంటి స్థలాన్ని ఆక్రమించి మహిళా సమాఖ్య భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిని ప్రశ్నించిన బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్ ఆరోపించారు.




భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఖుదాబక్ష్‌పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి స్థలం యజమానులు పలుమార్లు మండల అధికారులు, గ్రామ సర్పంచ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా స్పందించలేదని, అయినప్పటికీ అదే స్థలంలో నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. వివాదాస్పద స్థలాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), తహసీల్దార్ రెండు దఫాలుగా పరిశీలించగా, ఆ స్థలం పూర్వం నుంచి వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వారిదేనని గ్రామ పెద్దలు, స్థానికులు తెలిపారని అన్నారు. అయినా ప్రజల వాంగ్మూలాలను పక్కనపెట్టి తప్పుడు నివేదికలను జిల్లా అధికారులకు పంపిస్తూ అసలు లబ్ధిదారులకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. ఫోర్జరీ కేసులో నిందితుడిగా కేసు నమోదు చేసిన వ్యక్తికి తన పేరు కూడా రాయడం రాదని, అలాంటి వ్యక్తిపై సంతకాల ఫోర్జరీ ఆరోపణలు మోపడం దుర్మార్గమని బూడిద సురేష్ పేర్కొన్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు స్వతంత్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలంలో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేందుకు బాధితులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. అయినప్పటికీ ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కోర్టు ఉత్తర్వులను అధికారులు వెంటనే అమలు చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఐ ఆధ్వర్యంలో అన్ని స్థాయిల్లో ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ఇస్కిళ్ల మహేందర్, గ్రామ శాఖ కార్యదర్శి మేతరి యాదయ్య, సీనియర్ నాయకుడు ఎర్రజాల మహేందర్, సహాయ కార్యదర్శి యాదగిరి, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, పొట్టగిరి, జంగిలి వెంకన్న, బొమ్మరగొని హనుమంతు, గోగు శేఖర్, గోల్కొండ లింగం, బాధితులు తదితరులు పాల్గొన్నారు.